
# అరుణో అంతర్యం

కెవియల్. నరసింహశాస్త్రి




రాజ్యం మళ్ళీ ఫోన్ చేసింది.
"నీ గొడవల్లో పడి మర్చిపోయేవునువూ, తప్పకుండా రా" అని.

వాలుగున్నరకే టేబుల్ సర్దేసి నేను వెళ్ళిపోతున్నానని ఆపేస్టెంటుకి చెప్పి బయలుదేరాను.

సిటీ బస్సులో ప్రయాణం చేస్తున్నంత సేపూ రాజ్యానికి ఎదురైన సమస్య ఏమిటా అని ఆలోచించాను.

నా ఆలోచనలు తెగక ముందే చిక్కడపల్లి వచ్చింది, దిగి, రాజ్యం ఇంటి వైపు నడిచాను.

గుమ్మంలో నిలబడి ఉంది రాజ్యం.

నివ్వుతూ నావైపు చూసి "అమ్మయ్య, వచ్చావు కదా" అంది.

"ఏమిటి హడావుడి? ఫోన్ల మీద ఫోన్లు చేశావు?" అడిగాను.

"ఉందిలే—అయినా నిన్ను పిలవటానికి కారణం ఉండి తీరాలా?"

"అని కాదనుకో. తప్పకుండా రమ్మన్నావు. వస్తే, అమ్మయ్య, వచ్చాననుకున్నావు. అందుకు అడిగాను" సంజాయిషీ ఇచ్చుకుంటున్నట్లు చెప్పాను.

కొంతమందికి సన్నిహితుల్ని డామినేట్ చేసే మనస్తత్వం ఉంటుంది. అది కొంత రాజ్యానికీ ఉంది నా దగ్గర

"టిఫిన్, కాఫీ సిద్ధం చేశాను. తెస్తా;ం, పీక్లీ

చూస్తూ కూర్చో'' అని లోపలికి వెళ్ళింది రాజ్యం.

తన పనిమీద పిలుచుకుని, దొరక్కుండా మాట్లాడుతూంది రాజ్యం. నేను తొందరపడటం దేనికి? మేకప్ పూర్తి కాగానే నాటకం ప్రారంభమవుతుంది!

టిఫిన్ ప్లేట్లతో వచ్చింది రాజ్యం.

''సాయంత్రం పులిహోర చేశావా? అన్నం మిగిలిందా?'' అడిగాను ప్లేటు ముందుకు జరుపుకుంటూ.

'హాఫ్ డే సి. ఎల్. పెట్టివచ్చా మధ్యాహ్నం. ను వ్వొస్తావని, నీకిష్టమని చేశాని ప్పుడే పులిహోర. ఎలా ఉంది?'' అనడిగింది రాజ్యం నవ్వుతూ.

''నువ్వుచెయ్యటమా, బాగుండక పోవడమూనా!'' అన్న రొటీన్ డైలాగు చెప్పేసి, మౌనంగా తింటున్నాం.

నిశ్శబ్దాన్నిచీలుస్తూ, ''ఏం లేదు, అరుణ మనకో సమస్య తెచ్చి పెట్టింది . . .'' అంది

అరుణ రాజ్యం చెల్లెలు.

''ఏమయింది?'' కుతూహలంగా అడిగాను.

''ఏముంది? వేణుని చేసుకోదట. ఆ పేరెత్తితేనే మండిపడుతూంది''.

''అదేం? మొదట్లో మనం కాదన్నప్పుడు ఎంతో గొడవ చేసిందిగా. ఒప్పుకునే దాకా ప్రాణం తీసింది. ఏమయిందిప్పుడు?''

''వేణుని మరో అమ్మాయితో చూసిందట. అతగాడు ఆమెను ప్రేమిస్తున్నాడట. ఇది ఎంక్వైరీ చేసి తెలుసుకుందట. నిలకడలేని అలాంటి మనిషిన్ని పెళ్ళాడటం ఘోరమైన తప్పంది. దాని పెళ్ళి విషయం ఇక మనం ఎత్తకూడదుట . . .'' రాజ్యం ఆగి నావైపు సూటిగా చూసింది.

నేను చిన్నగా నవ్వాను.

''నాకు తెలుసు. నీకిదేం పెద్ద సమస్యగా కనిపించ లేదు కదూ. సులభంగా పరిష్కరిస్తావు కూడాను'' అంది రాజ్యం.

రాజ్యానికి నామీద ఉన్న నమ్మకానికి గర్వంగా ఫీలయ్యాను. ఇది ఎన్నోసారో.

అంతలోనే అరుణ వచ్చింది.

''హాయ్, హాయ్'' అంది.

ఆ అమ్మాయి ముఖంలో ప్రేమ వైఫల్యం తాలూకు విషాద ఛాయలేవీ కనిపించ లేదు.

రాజ్యం నన్ను పిలిపించిందని అరుణకు తెలియనీయకూడ దనుకున్నాను. వాతావరణాన్ని ఆహ్లాద భరితం చేయా లనుకున్నాను. అందుకు సాధనం నా జేబులో టిక్కెట్ల రూపంలో ఉంది. అవి రవీంద్రభారతిలో సాయంత్రం ఆరున్నరకి జరిగే ''చిట్టిబాబు వీణ కచేరి'' వి!

బయటకు తీశాను.

అరుణ ఎగిరి గంతేసింది. అరుణకి వీణంటే ఇష్టం. ఆ మధ్య కొంత కాలం నేర్చుకుంది కూడాను.

రాజ్యం కూడా 'మంచి పని చేశావు' అంది.

ఆటోలో రవీంద్రభారతి చేరుకున్నాం.

ఇంకా ప్రారంభం కాలేదు.

అంతలోనే ప్రభాకరం కనిపించాడు. అతను వస్తాడని అనుకుంటూనే ఉన్నాను. మా ఆఫీసులోనే వేరే సెక్షనులో పనిచేస్తున్నాడు. అదేమిటో, నన్ను ''అన్నగారూ'' అంటాడు. నేను వాళ్ళ అన్నయ్యలా ఉంటానుట! ఏదో ఋణానుబంధం!

ప్రభాకరం పాటలు బాగా పాడతాడు. సంప్రదాయ సంగీతంలో మంచి సాధన చేశాడు.

రాజ్యం, అరుణలకు ప్రభాకరాన్ని పరిచయం చేశాను. ప్రభాకరం ముక్తసరిగా కనిపించినా, చక్కటి నియమాలున్నవ్యక్తి. అతని పక్కనకూర్చుని సంగీత కచేరి వినటం నిజంగా వరమే.

చిట్టిబాబు వీణ కచేరీ ప్రారంభమైంది. ప్రభాకరం తాళం వేస్తూ ఏదో చెప్తున్నాడు. మౌనంగా వింటున్నాం. క్లుప్తమైన రాగ ప్రసారం, సంక్షిప్తంగా స్వరకల్పన అనంతరం ''మానవతిలో ఎవరని తెల్పుదు'' వాయించారు. తరవాత అమృతవర్షిణి ఆలాపన చేసి ''సుధామయీ'' వినిపించారు. చిట్టిబాబు కచేరిలో కనిపించిన కుతూహలం తప్పనిసరి 'రఘువంశ''తో కచేరి వేగం పుంజుకున్న పిదప షణ్ముఖప్రియ రాగం, తానం పల్లవి అందుకున్నారు చిట్టిబాబు. అభిమానులను అలరిస్తూ 'కొమ్మలో' వాయించారు. ప్రభాకరం విడమరచి చెప్తుంటే మైమరచి వింటున్నాం. చివర్లో పాశ్చాత్య బాణీలు కూడా వినిపించారు చిట్టిబాబు. వీణపై వేదం విని పిస్తుండగా తెరవాలింది.

మనసు ఆనంద లోకాల్లోకి విహరించింది.

ఈ లోకంలోకి వచ్చి చూద్దామకదా, ప్రభాకరం అరుణ ఏదో చర్చిస్తున్నారు. సంగీతం మీదనే అనుకుంటాను.

''రేపు సండే టీకి రావాలి'' అని ఆహ్వానించింది అరుణ ప్రభాకరాన్ని.

కొంత మంది తొలి పరిచయంలోనే ఎంతో దగ్గరవుతారు.

''టీ కేం? ఇద్దరమూ ఉదయం పెందరాళే భోజనానికే వస్తాం'' అని—''ఏం ప్రభాకరం?'' అడిగాను.

''మీ ఇష్టం అన్నగారూ'' అన్నాడు ప్రభాకరం.

''అంత కన్నా కావాల్సిందేం ఉంది'' అంది రాజ్యం.

అరుణ ముసి ముసిగా నవ్వుకుంది.

వాళ్ళ ఆటో చిక్కడపల్లి వైపు కదిలింది. మా ఆటో పంజాగుట్టవైపు ఉరికింది.

* * *

రాజ్యం, నేను రాజధానిలో రాక ముందు తోట్లవల్లూరనే ఒకపల్లెటూళ్ళో పక్క పక్క ఇళ్ళలో ఉన్నాం. కలిసి ఆడుకున్నాం. బొమ్మల పెళ్ళిళ్ళు చేశాం. కృష్ణ ఒడ్డున గుజ్జన గూళ్ళు కట్టాం. తోటల్లోకి పోయి పళ్ళూ పూలూ తెచ్చుకున్నాం.

రాజ్యం పదో ఏటనే యజమానురాలి బాధ్యత వహించవలసి వచ్చింది. అరుణ అప్పటికి పిల్ల. చెల్లెల్ని సముదాయిస్తూ, చాలా పెద్దరికంగా వ్యవహరిస్తూ ఉండేది రాజ్యం.

## కిం కర్తవ్యం....?

షోకుల మొదవుల గుమ్మపాలు త్రావి
ప్రజల సుఖాలపై వాగ్దానాల సుపాతలు గుప్పి
కాలాన్ని జలసాగా గడుపు కొంటున్న నేస్తరులు
కన్ను గీటి సన్నలు జేస్తూనే ఉన్నారు—ఆ వైపు చూడు

పరిపాలనా యంత్రాంగం చుట్టుకొన్న చిరుగుల
వలువల విలువల్ని ఒడుపుగా ఒల్చివేసి
నగ్నంగా నడివీధుల్లో కేళీవిలాస
నాట్యాలను చేయిస్తున్నారు—వారు

అపురూపమైన జాతి అందాల భవిష్యత్తును
అంగడిలో పట్ట పగలు దొంగిలించిన వారు
పదుగుర్లో దూరి ముసు ముందుగానే
''పట్టుకోండి, పట్టుకోండి'' అంటూ
గావు కేకలతో అట్టహాసాలు చేస్తున్నారు
కాలం కన్ను బావి పెత్తనాలు నెరపుతున్నారు —వీరిని
కట్టి పడేస్తే బాగు
పట్టుకొనే దెలాగు. . .
పది పుటాళ్ళు దాటి పోయినా,
ప్రాయం తొంగి చూడని గిడ్డ
దశాబ్దాలు గడిచి పోతున్నా
తడబాట్లు తప్పని వీరవపు బిడ్డ
ఎలా భరిస్తాం పాపం!
ఎలా మలుస్తాం రూపం: . .?

- రావెళ్ళ

## మానవుడా! ...

మానవుడా !
దేనికి నీకీ అన్వేషణ ?
చేజారిన పెన్నిధి కోసం
కోల్పోయిన విలువల కోసం
మానవుడా !
నీవు కోరుకునే దేమిటి ?
ఆశల శిఖరాల్ని అందుకోవాల
ఆనందాల లోతుల్ని చవి చూడాలి
మానవుడా !
ఎందాకా నీ పయనం ?
ఆకాశాల అంచుల్ని అందేదాకా
అధః పాతాళానికి పడేదాకా
వెర్రివాడా ! ఎందుకీ వృథా ప్రయాస ?
అన్నీ నా కొదిలేయ్ — అప్పుడేదీ నిన్ను బాధించదు
గాలిలో దీపం పెట్టి అన్నీ మనదేనంటే
ఇక నా గొప్పేముంది ? నేను సాధించే దేముంది ?
ఓరి అజ్ఞానీ ! ఇంతేనా నీకు తెలిసింది !
మన మిరువురం నరనారాయణుల మన్న సత్యం మరచావా ?
జ్ఞానోదయమైంది, ప్రభూ ! ఈ మూఢుడికి క్షమనుందే !
కర్తృత్వం నీదే ! నేను నిమిత్త మాత్రం అంతే ,

— పెదపూడి రాజ్యలక్ష్మీ దేవి

రాజ్యం తల్లి దేవుణ్ణి వెతుక్కుంటూ వెళ్ళి పోవటంతో రాజ్యంతో స్వేచ్ఛా విహారానికి అంతరాయం కలిగింది. అయినా వీలున్నప్పుడు కృష్ణ ఒడ్డుకు వెళ్ళి కూర్చుని కబుర్లు చెప్పుకునే వాళ్ళం.

రాజ్యం నాన్నగారు ఒక స్కూలు నిర్వహిస్తూ ఉండే వారు. చిన్న పిల్లల్లకు చదువు చెప్పి, ప్రైవేట్‌గా ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలు రాయించేవారు. నేనూ ఆయన బళ్ళోనే చదివాను. రాజ్యం,నేను ఒకేసారి హైస్కూల్లో చేరాం. ఒక్క క్లాసు తప్పకుండా స్కూల్ ఫైనల్లో పాసయ్యాం.

రాజ్యం తండ్రి రమణయ్య గారికి బాగా చదివే వాళ్ళంటే బహు ప్రీతి. రాజ్యాన్ని ఇంకా చదివించాలను కున్నారు. విజయవాడ మేరీస్టెల్లాలో రాజ్యం, లయోలాలో నేను చేరాం. డిగ్రీ పూర్తి చేశాం.

రమణయ్య గారిని టి.బి. రూపంలో మృత్యువు ఆవహించి లాక్కుపోయింది. రాజ్యం ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టింది. నేను ఎం. ఎ. చదవటానికి విశాఖపట్నం వెళ్ళాను. రాజ్యానికి హైదరాబాద్‌లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం దొరికింది. తనతో అరుణని తీసుకువెళ్ళి హైదరాబాద్‌లో కాపురం పెట్టింది. రాజ్యం అరుణని చదివించింది.

నేను ఎం. ఎ. చదివి నిరుద్యోగ రాక్షసి కోరల్లో రెండేళ్ళపాటు చిక్కుకుని, చివరకు రాజధానిలోని ఒక ప్రైవేట్ కంపెనీలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగం సంపాదించాను. నా మకాం కూడా హైదరాబాద్ మారింది.

ఉద్యోగ ప్రయత్నాల్లో, రికమెండేషన్ల, ఇంటర్‌వ్యూలు వెళ్ళినప్పుడు రాజ్యం ఇంట్లోనే ఉండేవాడిని. అరుణ డిగ్రీ పూర్తి చేసి, ఒక కంపెనీలో క్లర్క్‌గా పనిచేస్తోంది.

రాజ్యం నన్ను ప్రేమిస్తోందని నాకు తెలుసు. కాని రాజ్యం నాతో ఎప్పుడూ అనలేదు.

ఒకసారి ఇలా అంది, "రవీ! నిన్ను పెళ్ళి చేసుకునే అమ్మాయి ఎంతో అదృష్టవంతురాలు."

"ఆ అదృష్టం ఎలాంటిదో నీకు తెలుసు" అన్నాను నేను నవ్వుతూ.

అంత స్పష్టంగా కాకపోయినప్పటికీ మా మనసులో కదలాడుతున్న భావం పైకుబికి నట్లయింది. ప్రేమకు సంబంధించిన సంభాషణ అదే నా మధ్య జరిగిన ఆఖరి కొకసారన్నా రాజ్యం ఇంటి కెళతాను. నేనూ, రాజ్యం, అరుణ సినిమాకో, షికారుకో వెడుతూ ఉంటాం.

ఏ సమస్య వచ్చినా నాతో సంప్రతిస్తుంది రాజ్యం. నా సలహా శిరసావహిస్తుంది.

రాజ్యం దంతా పెద్ద మనిషి తరహా. మరయితే అరుణ గడుగ్గాయి.

నేనూ, రాజ్యం ఇన్నేళ్ళ సన్నిహితత్వంలో మాది ఎలాంటి చేరువో తేల్చుకోలేని వాళ్ళుగానే ఉండగా, అరుణ — ఎవరో వేణుని అనే అబ్బాయిని ఇంటికి తీసుకువచ్చి, అతన్ని ప్రేమిస్తున్నానంది. నేను వాకబు చేసి తెలుసుకున్నాను అతని గురించి. ముందు అరుణ పెళ్ళి చేయటానికి రాజ్యం సిద్ధపడింది. ఇది నా సలహానే.

ఆర్నెల్లు అరుణ, వేణు కలిసి తిరిగారు. వాళ్ళ ప్రేమ చిగురించి, పూలు పూసి కాయలుకాయ మునుపే, వెర్రితలలు వేయటంతో వేళ్ళతో సహా వాడిపోయిందట. ఇంకా నేను వేణు వాళ్ళ పూరెళ్ళి పెద్ద వాళ్ళతో మాట్లాడామనుకుంటున్నాను.

అయితే, ఇంత జరిగినా అరుణ మామూలుగా ఉషారుగానే కనిపిస్తోంది. దేనికదే చెప్పుకోవాలి, బయటపడ(లే)దు. ఎప్పుడో నాతో చెబుతుంది. అరుణ స్వయంగా చెప్పే వరకు ఎలాంటి భావాన్నీ దరి చేరనీయకూడదనుకున్నాను. 'రవీంద్రభారతి'లో ప్రభాకరంతో అరుణ చాలా చనువుగా మాట్లాడింది. తొలి పరిచయానికి అర్థం మార్చి, సరికొత్త అర్థం చెప్పింది.

* * *

ఆహ్వానించినట్లుగానే ఆదివారం ఉదయం నేను, ప్రభాకరం చిక్కడపల్లి వెళ్ళాం. రాజ్యం పులిహోర, ఒక స్పెషల్ స్వీటు చేసింది. కొసరి కొసరి వడ్డించింది.

భోజనానంతరం తాంబూలం అందించింది రాజ్యం. "దాంపత్యమన్నా తాంబూలమన్నా ఆద్యంతమూ రసవంతం కాదుపోమ్" అన్న మాట గుర్తొచ్చింది. రాజ్యం నా భార్య అయితే నిజానికి అదృష్టవంతుణ్ణి నేను కాదూ?

కబుర్లలో పడ్డాం. వాస్తవానికి నేను, రాజ్యం "వూ అలాగా, అవునవును" అని వివిధభారతి పాటల మధ్య ప్రకటనల్లా అంటూ వింటున్నాం. అరుణ ఏదో గడగడా మాట్లాడేస్తోంది. ప్రభాకరం సంగీతం గురించి చెబుతున్నాడు. సంభాషణ అటూ ఇటూ మళ్ళి, సినిమా దగ్గర బిగ్ ఇంటర్వెల్ తీసుకుంటూ, మళ్ళీ ఎటో సాగిపోతోంది.

"మీరేం చెప్పరేం" అన్నాడు ప్రభాకరం. నేను రంగంలోకి వస్తే టాపిక్‌లు మారిపోతాయి. చిన్నగా నవ్వాను. 'రాజ్యం నన్ను గమనిస్తూనే ఉంది. తను నా చెవిలో వేసిన సమస్య బుర్రలో దూరి, నన్ను మౌనంగా ఉంచిందని గ్రహించిందిలా ఉంది.

"అవును రవీ, కబుర్లకి కళ్ళెం వేశావేం?" అందిఅరుణ. అంతలోనే ఏదో గుర్తుకొచ్చినట్లు 'ఓహో ఓహో అదా సంగతి! అక్కయ్య నీకు చెప్పిందన్నమాట. అయినా, దాని నోట్లో మవ్వు గింజ నీ నోట్లోనేగా నానేది! వేణు దుర్మార్గుడు రవీ, వాడికి ప్రేమ అంటే ఏం తెలుసు? మొదట్లో నీ మాట వినక, నిన్ను బాధపెట్టానేమో? ఇప్పటికైనా తెలుసుకున్నాను వాడి నిజ స్వరూపం. పీడ విరగడయింది . . ." అంది.

"తొందరపడ్డావేమో", ప్రశ్నార్థకంగా చూశాను.

"అవును, తొందర పడ్డాను. కాని ఇప్పుడు కాదు. వాడు కలిసి నన్ను ప్రేమిస్తున్నానని చెప్పినప్పుడు. వాడు చెప్పినవన్నీ నిజమేనని చాలా తొందరగా నమ్మేశాను."

"బయల్దేరాం సార్, నే వెడతాను, అంటూ లేచాడు ప్రభాకరం.

"మరేం ఫర్వాలేదు—కూర్చోండి అంది అరుణ ముఖం కందగడ్డలా అయింది. అసలే ఎరుపేమో. మరింత ఎర్రబడ్డది. కంఠం దగ్గర నరాలు వేగంగా కొట్టుకుంటున్నాయి. అరుణ అనుభవిస్తున్న ఉద్వేగానికి ప్రతిబింబాలుగా ఉన్నాయవి. ఆమె కోపానికి రూపాలుగా ఉన్నా యవి.

నవ్వాలని ప్రయత్నిస్తూ ఏం లేదు, ప్రభాకరం గారూ. నేను వేణునే ప్రాణప్మణ్ణి ప్రేమించా ననుకున్నాను. వాడు మేకవన్నె పులి. ఎన్నో కబుర్లు చెప్పాడు. వాడి ప్రేమ సామ్రాజ్యానికి నన్ను రాణి నన్నాడు. నూరో కన్నెలాడితో విలాసంగా కనిపించాడు. దాన్ని తలమునకలుగా ప్రేమించాడట. అదే చెప్పింది. వాడి చావు వాడు చస్తాడు.'' అంది అరుణ. కళ్ళు ఎర్ర బడ్డాయి.

'డోన్ట్ వర్రీ, అరుణగారూ ఇది మీకు షాక్ కావచ్చు మర్చిపోండి. యు ఆర్ లకీ, యు ఆర్ ఎవుటాఫ్ ట్రబుల్'' అన్నాడు ప్రభాకరం, నాలో ఒకడై పోయినట్లు.

''అవును, అరుణా క్లోజ్ ది చాప్టర్. నువ్వేం బాధపడకు'' అన్నాను అనునయంగా.

'నాకేం వర్రీలేదు. వాణ్ణి ఎప్పుడో మర్చిపోయాను. మిమ్మల్ని, అక్కయ్యను బాధ పెట్టేనందుకే ఫీలవుతున్నాను. మీరు నన్ను క్షమించాలి'' అంది అరుణ.

''క్షమాపణలేమిటే, నువ్వు ఆనందంగా ఉండటం మాకు కావాలి—మాకేం బాధ లేదు. కదు, రవీ'' అంది రాజ్యం.

నేను టాపిక్ మార్చాశాను.

కొంత సేపాగి వస్తానంటూ ప్రభాకరం వెళ్ళిపోయాడు. ఒక గంట ఆగి నేనూ వచ్చేశాను. సినిమాకి గాని, షికారుకి గాని వెళ్ళే మూడ్ ఎవరికీ లేదు.

* * *

రెండు రోజుల తరవాత రాజ్యం ఫోన్‌చేసి ''రవీ, అరుణని చూస్తే నాకు భయమేస్తుంది. మనతో నవ్వుతూ మాట్లాడుతూంది కాని, లోపల బాధ పడుతున్నట్లనిపిస్తుంది. ఏటో చూస్తూ ఏదో ఆలోచిస్తూ ఉంటుంది. అనకూడదు కాని . . . . హద్దులు దాటారేమోనని అనుమానం . . .నీతోనే అంటున్నాను సుమా . . . దాన్ని మళ్ళీ మనిషిని చెయ్యి రవీ అంది.

''ఆ విషయం నా కొదిలెయ్యి రాజ్యం. లేనిపోని అనుమానాలు పెట్టుకుని కంగారు పడకు. అరుణ ఎలాంటిదో మనకు తెలీదూ . . .'' అన్నాను.

''అయ్యో, ఆమాట నే న్నావా కాని తనాయగానికి మోసం చేసే గుణం ఉంది. అందుకే భయం. ఎలాగైనా అరుణ మనలో పడేయ్ రవీ అంది రాజ్యం. ఆమె అర్థింపులో ఎంతో అమాయకత్వం ఉంది. దానికి నా హృదయాన్ని కదిలించే శక్తి ఉంది

సాయంత్రం చిక్కడపల్లి వెళ్ళాను. అరుణ ముందు గదిలో కూర్చుని ఉంది. మామూలుగా 'హాయ్ రవీ' అంది.

''అక్కయ్య మార్కెట్ కెళ్ళింది. నువ్వొస్తావని తెలీదా అడిగింది అరుణ.

నేనువస్తానని నాకే తెలీదు'' అన్నాను నేను నవ్వుతూ.

''వేణుని మర్చిపోయానని చెప్తున్నావుకాని, ఎదీ వరకులా సరదాగా ఉండటం లేదేం అరుణా? నువ్విలా కూర్చుంటే ఎలా? ఏమంటుందని?

''నాకు బాధేం ఉంది? పాతపాటే పాడింది అరుణ.

''అలా అంటేనే కాదు. లేనట్లు కనిపించాలి.



నీడలో చిత్రం— ఇ. గోపాలరావు

కూడా కేవలం ప్రేమించి ఉంటే అతని నిజ స్వరూపం తెలుసుకున్న తరవాత మర్చిపోక ఏదో పోగొట్టుకున్నట్లు . . . .'' అర్ధోక్తిలోనే ఆగిపోయాను. నవ్వుతూ తలెత్తింది అరుణ. నా భావం తెలిసినట్టుంది. అరుణ సాగాన్యరలా?

''లేదు . . .రవీ . . . లేదు. ఏదేంలేదు. అరుణని అంత తేలిగ్గా ఎవరూ లొంగ దీసుకోలేదు. కలిసి తిరిగాం. షాపింగ్ చేశాం. సినిమాల కెళ్ళాం. వాడే నా మొగుడనుకుని సగటు కన్నెపిల్లలావూహలు చేశాను. అంతే! అది తప్పయితే కావచ్చు . . .

''ఏదేం అంత తప్పుకాదులే నేనే ఉండటట్ట లేకండి గాను. ఏమనుకోకు' అన్నాను.

అరుణ నవ్వింది.

నేను ఒక జోక్ చెప్పాను.

విరగబడి నవ్వుతుండగా రాజ్యం వచ్చింది ప్రతిధ్వనిస్తున్న నవ్వు తోరణంలో తనూ చేరింది.

చిటికెలో వంట చేస్తానంటూ లోపలికి వెళ్ళింది. రాజ్యం. భోజనం చేసి ఇంటి కొచ్చాను.

మర్నాడు రాజ్యం ఎలాగూ ఫోన్ చేస్తుందను కుంటూ, నేనే ఫోన్ చేసి అరుణతో జరిగిన సంభాషణ చెప్పాను.

అరుణ తనకీ చెప్పిందని రాజ్యం చెప్పింది. ఆ అధ్యాయానికి అలా భరతవాక్యం పలికాం.

* * *

తరవాత సుల్తాన్‌బజారులో హడావిడిగా పోతుంటే అరుణ, ప్రభాకరం ఏవో కొంటూ కనిపించారు. మరోసారి సిటీ బస్‌లో పోతుంటే వాళ్ళిద్దరూ పబ్లిక్ గార్డెన్స్‌లోకి పోతూ కనిపించారు. ఇంకోసారి ట్యాంక్‌బండ్‌మీద . . . మరోసారి . . . మరోసారి . . .

ఇన్నిసార్లు కనిపించినా వాళ్ళు నన్ను చూడలేదు. వాళ్ళిద్దరూ ఒక ప్రపంచంగా మారిపోయి, పక్కనుంచే ప్రపంచాన్ని మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు.

రెండు నెలలు గడిచాయి. నేను మామూలుగానే రాజ్యం వాళ్ళింటికి వెళ్తూనే ఉన్నాను. అరుణ ప్రభాకరంల విషయం రాజ్యానికి చెప్పలేదు. రాజ్యానికీ తెలిసినట్టులేదు. తెలిస్తే నాతో చెప్పదూ?

ఇక్కడ ఆఫీసులో ప్రభాకరం కనిపించినప్పుడల్లా విష్ చేస్తున్నాడు. కబుర్లలో 'అన్నగారూ' అంటూనే ఉన్నాడు. అతనేం చెప్పటం లేదు.

నేనే బయటపడి అడుగుదాం అంటే, వాళ్ళని వాళ్ళకి తెలీకుండా చూశానాయె! నా అంతటనేనే అడిగితే కంగారు పడొచ్చు. ప్లేటు ఫిరాయించవచ్చు. అలా అని కాదు కాని, నా భయం నాది!

ఒక ఆదివారం రాజ్యం అమృత హస్తంతో దీటుగా తయారైన వంటకాల్ని పూటుగా తిని, నీటుగా ఎలా సంభాషణని అవైపు మళ్ళించాలా అని వేట సాగించాను. ఎలా అడిగినా నాటుగానే ఉంటుందని సూటిగానే అడిగాను.

''నిజమే, రవీ, అంది అరుణ. ''నీకెలా తెలుసో అని ఆశ్చర్యపోవటం లేదు నేను. పబ్లిక్‌గా నగరం నడివీధుల్లో తిరిగాం. ప్రభాకరం చాలా ఉత్తముడు, రవీ. నా గతం తెలిసికూడా నన్ను మనసారా ప్రేమిస్తున్నాడు.

''అనినువ్వు అనుకుంటున్నావా? వెంటనే అడిగాను.

''లేదు. అలా అని అతను చెప్పినా నమ్మకమేమిటని అనొచ్చు నువ్వు. చిన్నపిల్లను కాదు. నేను అతణ్ణి పూర్తిగా అర్థం చేసుకున్నాను.''

''వేణు విషయంలో కూడా అదే చెప్పావు నువ్వు.''

''అమాయకతకు, అనుభవానికి చాలా తేడా ఉంటుంది వేణుతో నా ప్రేమ వ్యవహారం నాకెంతో అనుభవాన్ని ఇచ్చింది. ప్రభాకరం వేరు. అసలు మాట్లాడే తీరే వేరు. . . ఆ ప్రవర్తనే వేరు . . . వేణ్ని మళ్ళీ పొరపాటు పడలేదు . . .'' ఆగింది అరుణ.

రాజ్యం మౌనంగా మా సంభాషణ వింటూంది. ఆమె ముఖంలో కంగారు కనిపిస్తోంది. మామూలుగా కనిపించాలన్న ప్రయత్నం చేస్తోంది.

''మేము కనిపించినట్టు అక్కయ్యకు చెప్పలేదా, రవీ!'' అరుణ అడిగింది.

నేను రాజ్యం వంక చూశాను.

'అవును, ఎందుకు చెప్పలేదన్నట్లు చూసింది రాజ్యం.

''లేదు. అరుణా నాకు చెప్పలేదు. ఇప్పుడే తెలిసింది . . .'' పొడిగా అంది రాజ్యం.

''నేను ఒక నిర్ణయానికి వచ్చి, అసలు విషయాన్ని తెలుసుకునే వరకు ఎవరికీ చెప్పకూడదనుకున్నాను. ఆఫీసులో ప్రభాకర్ని కూడా అడగలేదు సంజాయిషీ ఇమ్మనుకుంటున్నట్లు చెప్పి, క్షమించమన్నట్లు రాజ్యం వంక చూశాను.

''అవునుకానీ, అరుణా నాదో ప్రశ్న. తొలి ప్రేమ చాలా గాఢమైనదని, తొలిసారిగా ప్రేమించిన వాణ్ణే ఆడది మరిచిపోలేదని అంటారు. మరి . . .'' నేను పూర్తి చేయకుండానే అరుణ అందుకుంది.

''అదంతా ఒట్టి బాష్. ఎప్పుడో, ఎవడో ఒక

దీప్తిమంతమైన రంగు రంగుల బ్రిల్ సిరాతో రసవత్తరమైన భావాలకు జిజ్ఞాస కలిగించుకోండి సప్త వర్ణ శ్రేణిలో:



IS:1221

బ్రిల్ సిరాతో

Bril INK

తయారుచేయువారు:
ఇండస్ట్రియల్ రీసెర్చి కార్పొరేషన్
మద్రాసు 600 041 &
బెంగుళూరు 560 055

ADWAVE/IRC/1162/TEL

కని కూసి ఉండడు. దాన్ని పట్టుకుని సినిమా నవలలు, నాటకాలు వేళ్ళాడుతున్నాయి. 'తొలి ప్రేమ' అన్నారంటే మలి ప్రేమ. మళ్ళీ ఇంకోసారి ప్రేమ ఉన్నాయనేగా అర్థం. ప్రేమించిన వాడు దుర్మార్గుడై జీవితం నాశనం చేయాలని పూనుకున్నప్పుడు వాణ్ణి తిప్పి కొట్టడం సహజం. ఆ తరవాత వాడే మంచివాడయ్యాడో అని ఆలోచించటం అనవసరం. ఎంత దుష్టుడైనా, వాడికాళ్ళదగ్గర పడి, ఇంత చోటు ఇవ్వమని ప్రాధేయపడటం మూర్ఖత్వం. వాడెలాగూ ఆ ఇంత చోటు ఇవ్వడు. సినిమాల్లో హీరోలైతే 'మంచిబుద్ధి కలిగింది. క్షమించమని' అడిగి అప్పుడెప్పుడో పాడుకున్న డ్యూయెట్ మళ్ళీ పాడుకుని శుభం పలుకుతారు. కల్పనకు వాస్తవాలెప్పుడూ దూరంగా ఉంటాయి. నిజజీవితంలో దుర్మార్గుడైన మనిషి ఆదరించే అటు బొమ్మనుకునే ఖుషీరాయుడు, మరిమారటం కల్ల. ఆ మారని వాడిని మనసులో పెట్టుకుని ఆరాధించటం నటనకే చెల్లుతుంది."

నేను, రాజ్యం అరుణ వంకే చూస్తూ వింటున్నాం.

"అసలు విషయానికి వస్తాను. వేణుది కపట ప్రేమ అని తెలుసుకున్న తరవాత నేను వాణ్ణి నా ఎదుట ఎంత తిట్టినా, మనసులో ఎంత ఛీకరించుకున్నా, వాడితో నేను సాహచర్యం చేసుకున్న మధురానుభూతులు నన్ను కలవరపెట్టేవి. కాని ప్రభాకరం నన్నెంతగానో ఓదార్చాడు. నీతోను, అక్కయ్యతోను చెప్పుకోని నా బాధను, అతనికి చెప్పాను. నన్ను, నా ఆవేదనని అర్థం చేసుకున్నాడటానికి, అతని మాటలు, ప్రవర్తన బలాన్నిచ్చాయి. ప్రభాకరం నాలో కొడిగట్టిన ప్రేమ దీపానికి తిరిగి ప్రాణం పోశాడు. జీవితాంతం నాకు తోడుగా ఉంటానని బాస చేశాడు" అని చెప్పి కళ్ళు మూసుకుంది అరుణ.

"అరుణా, అరుణా!" కంగారుగా పిలిచాం నేనూ, రాజ్యం.

అరుణ కళ్ళు తెరిచింది. అప్పటి దాకా అదికట్టి పడిన ఏరులా కన్నీరు జలజలా రాలింది.

"పూరుకో, అరుణా" అన్నాను నేను, ఇంకేమనాలో తెలియక.

"పూరుకోవే రవి, ప్రభాకరంతోను, వాళ్ళ పెద్దవాళ్ళతోను మాట్లాడుతాడులే." అంది రాజ్యం అనునయిస్తూ.

"నాకు పెళ్ళికాదని దిగులు లేదక్కా,—నా గురించి నీ మరిదిగారు బాధ పడకూడదని నేను అనుకుంటాను. పాపిష్టిదాన్ని. నువ్వు నాకు నీకన్నా ముందే పెళ్ళి చేస్తానంటే ఆ మైకంలో ఒప్పుకున్నాను. నీకు కాకుండా నాకు పెళ్ళేమిటని ఆలోచనే లేదు నాకు అప్పుడు. ఏమైనా సరే, ముందు నీ పెళ్ళి తరవాత నా పెళ్ళి" అంది అరుణ.

భారమైన వాతావరణంలో ఒక రకంగా ఆహ్లాదపు జల్లులు పడడం నాకు ఆనందాన్ని కలిగించింది.

అరుణ మనసులోని మాట చెప్పినప్పటికీ, రాజ్యం సిగ్గుపడే సమయం! క్రీగంట నా వైపు చూసింది రాజ్యం. ఆ చూపులో ఆ చూపే చెప్పలేని ఎన్నెన్నో మధుర భావాలు.

"ఏమిటక్కా, మాట్లాడవు. నే చేసింది తప్పా? ముందుగా నీతో చెప్పుకపోవటం తప్పే. అయితే, నేను ఈ ముద్యే ఈ నిర్ణయం తీసుకున్నాను. రవీ, నువ్వూ కూడా నన్ను క్షమించాలి" అంది అరుణ, చిరునవ్వు పెదవులపైకి 'రావా, వద్దా' అంటుండగా.

"క్షమాపణ లెందుకు, అరుణా! నీ లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు. నీ కెప్పుడూ నా ఆశీస్సులుంటాయి" అన్నాడు పెద్దమనిషి తరహాగా.

• • •

ఆఫీసులో ప్రభాకరంతో మాట్లాడాను. అతని మాటల్లో అతడు అరుణని ఎంతగా ఆరాధిస్తున్నాడో గ్రహించి సంతోషించాను.

ప్రభాకరానికి తండ్రి లేడు. ఒంటరిగా వెళ్ళి ప్రభాకరం తల్లితో మాట్లాడాను. ఆవిడ వచ్చి అరుణని చూసి 'మహాలక్ష్మిలా ఉంది' అని మురిసిపోయారు. మాఘమాసంలో ముహూర్తాలు పెట్టుకుందామన్నారు. అక్కచెల్లెళ్ళిద్దరూ ఒకేసారి పెళ్ళికూతుళ్ళు కమ్మని సలహా ఇచ్చారు ఆవిడ.

• • •

ఆ రోజు అరుణ పుట్టినరోజు.

నలుగురం కలిసి హుషారుగా కబుర్లు చెప్పుకుంటున్నాం. ఇంతకు ముందు వారం ఆదివారం వాడు స్నేహితుడుగా ఆ ఇంట్లో విందు నందుకున్న ప్రభాకరం ఇప్పుడు ముఖ్య అతిథి!

అరుణకి పుట్టిన రోజు కానుకగా ఒక తెల్లని రుమాలు ఇచ్చాడు ప్రభాకరం.

"ఆ తెలుపు నా ప్రేమానురాగాల స్వచ్ఛతకి ప్రతిరూపం" అని వ్యాఖ్యానించాను.

అంతటితో పూరుకోకుండా "అరుణ కిరణాలు ప్రభాకరుని చేరువయ్యాయి అతి సహజంగా" అన్నాను నాలోని కవి పేట్రేగిపోతుండగా.

"అవుతాయి—కావు మరీ కవిగారైన రవిగారూ, ఇంతకీ రాజ్యాన్ని ఏలుకునే దెప్పుడోనండీ. పళ్ళూడి పోయి, ముదుసలంగాకా" అంది అరుణ ఫెళ్ళున నవ్వుతూ.

"అవును, ప్రభాకరం నా అక్కయ్య, రవీ చిన్నాటి నుండీ ప్రేమించుకున్నారు. ఒకరంటే ఒకరికి చెప్పలేని ఆప్యాయత. నా అక్క అమాయకురాలు. రవి కూడా చాలా మంచివాడే. నే చెప్పాలా ఆ విషయం!"

"ఏమిటి వందన సమర్పణ! పిలవగానే ఎన్ని పనులున్నా చూసుకుని వచ్చిన పెద్దలందరికీ కృతజ్ఞతలు చెప్పే కార్యదర్శిలాగ" అన్నాను నవ్వుతూ.

"అంతే మరి! మీ విషయంలో నేను కార్యదర్శిని కావాలనుకుంటున్నాను. దేవుడూ, నా మనసూలా నిర్ణయించిన పెళ్ళి మాది. మీ పెళ్ళి జరిగాకే పెళ్ళి" అంది అరుణ.

"అవును, వదినగారూ. అన్నగారూ మీరూ పెళ్ళి చేసుకున్న తరవాతే అరుణని నేను చేసుకుంటాను" అన్నాడు ప్రభాకరం.

అతను 'వదినగారూ' అన్నందుకు కాబోలు రాజ్యం నా వంక ఆరాధనగా చూసి, ఆత్మీయంగా నవ్వింది.

అరుణ, ప్రభాకరం వాళ్ళ నిర్ణయాలతో మా మనసుల్ని స్పందింప జేశారు. వాళ్ళ మాటల్తో మా మనసుల్ని ఉల్లసింపజేశారు.

అవి రెండూ ప్రేమ విహారానికి గువ్వల్లా మధుర లోకాలకు ఎగిరి వెళ్ళాయి. *